Regd. No. H 18 విడిప్రతి 0-30 పై. 28-3-69 శుక్రవారం

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 13

బీకెకార్
బాల్‌బేరింగు
డీసెలు ఆయిల్ ఇంజన్లు
(షరతులులేని గ్యారంటీ)
వివరములకు:-
భవాని ఇండస్ట్రియల్ కార్పొరేషన్
రంగనాయకులపేట - నెల్లూరు.
Phone: 459 Ex.

మిద్దెయిల్లుఅమ్మబడును
నెల్లూరు కనకమహలు ఎదురు వీధిలో ప్రస్తుతం ఆడిటర్లు ఎ. దశరథరామిరెడ్డి అండ్ కంపెనీవారు వుంటున్న మిద్దె యిల్లు అమ్మబడును.
వివరములకు:-
Advt Box No. 169,
Zamin Ryot - NELLORE.

# పంచాయతీ ఎన్నికలు వాయిదా?

## పంచాయతీల బైఫర్‌కేషన్ దృష్ట్యా వాయిదా అవసరమని, మంత్రివర్గసమావేశంలో ప్రతిపాదించబోతున్నానని మంత్రిశ్రీ రామస్వామి

పంచాయతీల బైఫర్‌కేషన్‌కు సంబంధించి ఏప్రిల్ 4 తేది జి. ఓ. జారీ చేయనున్నామని, ఈ విభజనవల్ల రాష్ట్రంలో అదనంగా రెండు వేల పంచాయతీలు ఏర్పడగలవని; వీటికి రెండు నెలల తర్వాత మరలా ఎన్నికలు నిర్వహించవలసి వుంటుందిగనుక, రాష్ట్రంలోని అన్ని పంచాయతీలకు ఒకేసారి రెండు నెలల తర్వాత ఎన్నికలు జరపడం బాగుంటుందని, ఎన్నికలను రెండుమాసాలకాలం పొడిగించేందుకు మంత్రివర్గ సమావేశంలో తాను ప్రతిపాదించనున్నానని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి 24 తేది గూడూరులో చెప్పారు.

అసలు తెలంగాణా ఆందోళనతో ఎన్నికలు వాయిదావేయడం బాగుంటుందని ముఖ్యమంత్రికూడా ఆలోచిస్తున్నారని, ఇప్పుడు ఈ బైఫర్‌కేషన్ కారణంకూడా వున్నదికాబట్టి, వాయిదా వేసేటప్పుడు రెండునెలలు కాకుండా ఒకేసారి ఆరునెలలు వాయిదా వేయబడే అవకాశంకూడా లేకపోలేదని రాజకీయజ్ఞులు వూహిస్తున్నారు.



మంత్రిగారు తిరుపతికి పోతూ 24 తేది వుదయం గూడూరులో దిగారు. స్టేషన్‌లో కానసభ్యులు వేమారెడ్డి రామచంద్రారెడ్డి, పిట్ల వెంకటసుబ్బయ్య, కాటూరు నారాయణస్వామి; సమితి అధ్యక్షులు నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఈపూరు కుమారస్వామి రెడ్డి; కాళహస్తి ఎం. ఎల్. ఏ. శ్రీ బి.బి. సుబ్బరామరెడ్డిగారలు స్వాగతమిచ్చారు.

రహదారి బంగళాకు చేరినతర్వాత జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, వేమారెడ్డి వెంకురెడ్డి, వెంకటగిరి కుమారరాజా, పెళ్లకూరు రామచంద్రారెడ్డి, ఎస్. వి. కృష్ణారెడ్డి, వెంకటగిరి-సూళ్లూరుపేట సమితి అధ్యక్షులు, రేబాల దమయంతీదేవి మంత్రిగారిని కలుసుకున్నారు.

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కోటసమితి కార్యాలయభవన నిర్మాణానికి అనుమతిని మంచినీటి కార్యక్రమాలు పూర్తి చేయుటకు ఉత్తరువులు కోరారు. మంత్రిగారు సరే నన్నారు. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుల్బృందం గ్రామాలలో మంచినీటి ఎద్దడిని మంత్రిగారి దృష్టికి తెచ్చారు. మంచినీటి సరఫరాకు ప్రతిజిల్లాకు 2½ లక్షల రూపాయలు తాత్కాలికంగా మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. వేమారెడ్డి వెంకురెడ్డిగారు తలమంచి ఫారెస్టు 600 ఎకరాలను పేదలకు ఇప్పించవలసిందని కోరారు. పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారు ఆత్మకూరు తాలూకా చింతలపాళెం సమీపంలోని అడవి ప్రదేశాన్ని వ్యవసాయానికి ప్రత్యేకించవలసిందిగా అభ్యర్థించారు. వెంకటగిరి యువరాజాలుకూడా 25 ఏళ్లుగా వారి జనులు సాగుచేస్తున్న భూములు రిజర్వు ఫారెస్టుక్రింద వున్నవని, వాటిని ఫారెస్టు నుండి తొలగించి పట్టాలిప్పించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. నాయుడుపేట రేట్ పేయర్సు పక్షంగా దేవతా వేణుగోపాలశెట్టి, గిరి వెంకయ్యగారలు మంచినీటి పథకానికి పంచాయతీనిధులనుండి లక్షరూపాయల ఖర్చును అనుమతించవలసిందిగా కోరారు.

—మా గూ. వి.

# ఉపరాష్ట్రంగా తెలంగాణా స్వరూపంలోకాకపోయినా ఆచరణలో ముఖ్యమంత్రి సమ్మతించినట్లే!

తెలంగాణా కోసము ముఖ్యమంత్రిగారు ప్రకటిస్తున్న ప్రత్యేక పర్యాలోచనాంశాలను చూస్తే, పాకిస్తాన్‌లో అయూబ్ నియంత ప్రజల తాకిడికి తట్టుకోలేక అంగీకరిస్తున్న ప్రజా కోరికల పరిస్థితి స్ఫురిస్తున్నది.

తెలంగాణాకు ప్రత్యేకనిధుల కేటాయింపు, తెలంగాణా అభివృద్ధికి ఇతర విషయాలకు సంబంధించిన నిర్ణయాలను, చర్యలను, ప్రాంతీయ సంఘంతోకలిసి తీసుకునేటందుకు, తెలంగాణా మంత్రులందరితో కలిగిన ఒక ప్రత్యేక సలహాదారాలసంఘం, వీటి సమలుచేయడానికి అదనపు ప్రధాన కార్యదర్శి- ఇవన్నీ చూస్తే కొండా లక్ష్మణ్ బాపూజీ కోరినట్లుగా తెలంగాణాకు వుపరాష్ట్ర ప్రతిపత్తిని ముఖ్యమంత్రి స్వరూపంలో కాకపోయినా ఆచరణరీత్యా సమ్మతించినట్లుగానే తోస్తున్నది.

అగ్రహావేశపరులైవున్న తెలంగాణా ప్రజలను సంతృప్తిపరచేటందుకు ఈ చర్యలను ముఖ్యమంత్రి తీసుకుంటూ వుండవచ్చును. కాని అయూబ్ అంగీకరించిన ప్రతిపక్ష ప్రతినిధుల కోరికమూలంగా కొత్తకొత్త కోరికలు వ్యక్తం చేయబడుతూ వున్నట్లుగానే తెలంగాణా రాష్ట్రంకోసం ఆందోళనచేసే వారి కోరికలుకూడా ఇంకా హెచ్చవచ్చునేకాని తగ్గవు.

### మా హైదరాబాదు విలేఖరి

అదెలావున్నా, మరో విషయమేమంటే పైచర్యలమూలంగా, ఆంధ్ర మంత్రులపైన ఆంధ్ర ప్రాంతానికిచెందిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపైన తెలంగాణా ప్రజలకు నమ్మకంలేదన్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తించారని భావించవలసి వుంటుంది. అంటే తెలంగాణా ప్రయోజనాలను ఆంధ్ర మంత్రులుకాని అధికార్లుకాని పరిరక్షించలేరన్నమాట. అలా చేయగలమన్న ఆత్మవిశ్వాసం వారికోకాని వీరిలోకాని లేదన్నమాట.

ఇకపోతే నేడు తెలంగాణాలో వి తెలంగాణా మంత్రివర్గముకూడా ప్రజావిశ్వాసం లేదు. ప్రత్యేకరాష్ట్ర వాదాన్ని బలపరచని వి కాననవద్దన్నారు, మంత్రి ఉన్నారు తన నియోజకవర్గానికి వెళ్లి ధైర్యంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేరు. తగినంత పోలీసు బందోబస్తు లేనిదే ముఖ్యమంత్రికూడా బైటికి కదలలేకపోతున్నారు. వి మంత్రి కుర్చీన బొమ్మలా "గ్రీటింగ్సు" పొందకుండా బైట ముఖం చూపలేకపోతున్నారు.

కేవలం కొందరు స్వార్థపరుల ప్రారంభించిన అలజడిగా చెప్పబడినది ఈ రోజున కేంద్రంలో నాయకులందరినీ కలవరపెడుతున్నది. నాలుగు రోజులుగా ఢిల్లీ వచ్చి అనేక విషయమేమిటో వివరించమంటే ముఖ్యమంత్రిగారు కొత్తి ప్పల సంపాను మన్నించి, 25 వ తేది మాత్రమే ప్రయాణమైవెళ్లారు. ఒకరకంగా రాష్ట్రాన్ని కొత్తిమ్మలు తాకి పరిపాలిస్తున్నట్లుగా తోస్తున్నది.

—తరువ 12 వ పేజీలో

నెల్లూరు స్టేట్‌బ్యాంకిలో
'సేఫ్ డిపాజిట్ లాకర్'
సౌకర్యమును యిప్పుడు నెల్లూరు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిఆఫీసు (క్రొత్తది) నందు ఏర్పాటు చేయబడినది. రుసుము వగైరా వివరాలకు దయచేసి ఏజంటుగారితో సంప్రతించండి.
టెలిఫోన్ :: 836.

శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి దేవస్థానము-జన్నవాడలో
అష్టబంధన, జీర్ణోద్ధరణ
కుంభాభిషేకము
ఆదిశంకరుల విగ్రహ ప్రతిష్ఠ
17-4-69 తేది నుండి 21-4-69 తేది వరకు
శ్రీ శ్రీ శ్రీ జగద్గురు కంచికామకోటి పీఠాధీశ్వరులచే
జరుపబడును - భక్తులు పాల్గొని జయప్రదమొనర్ప ప్రార్థన.
సి. చంద్రహాస్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
దొంతంశెట్టి కన్నయ్యశెట్టి, (ముత్రాలకొట్రులరు) ట్రస్టుబోర్డు ప్రత్యేకప్రతినిధి.
జన్నవాడ బుచ్చిరెడ్డిపాళెం : 40 — ఫోన్ — నెల్లూరు : 10.

